మెడికల్ కళాశాలలో వ్యాసరచన పోటీలు

మెడికల్ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19 : ఈనెల 21వ తేదీన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల విద్యార్థులు దాదాపు 200 మంది విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19 : జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అందరూ అక్టోబర్ 20వ తేదీ శుక్రవారం అన్ని మండల కేంద్రాలలో యుడైస్ డాటాలో విద్యార్థుల వివరాల నమోదు కోసం నిర్వహించే వర్క్‌షాప్ హాజరుకావాలని డీఈవో గోవిందరాజులు గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రభుత్వ, ప్రైవేటు హెచ్‌ఎం తప్పనిసరిగా సమావేశానికి వచ్చేటప్పుడు విద్యార్థుల హాజరు నమోదు వివరాలను తీసుకొని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌కు హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలి

బిజినపల్లి, అక్టోబర్ 19 : రైతులు పంటలు వేసే ముందు నాణ్యమైన విత్తనాలు ఎంపిక చేసుకొని వేయాలని కృషి విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి కోఆర్డినేటర్ జ్యోత్స్న అన్నారు. గురువారం మండలంలోని పాలెంలో కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ విత్తన సంస్థ సహకారంతో కేవీకే ఆధ్వర్యంలో రైతుల ఉత్పత్తిదారుల సంఘాలకు నాణ్యమైన విత్తనోత్పత్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన విత్తనంతో అధికపంటలు వేసుకోవచ్చన్నారు. రైతుఉత్పత్తి సంఘాలు అనేక పంటల్లో ఉత్పత్తి కార్యక్రమం చేపట్టాలన్నారు. అదేవిధంగా మంచి విత్తనాన్ని రైతులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రాజశేఖర్, రైతులు తదితరులు ఉన్నారు.

తెగుళ్లు నివారిస్తే అధిక దిగుబడులు

బిజినపల్లి, అక్టోబర్ 19 : రైతులు వేరుశనగ పంటలో తెగుళ్లు నివారిస్తే తక్కువ పెట్టుబడికి ఎక్కువ దిగుబడి సాధించవచ్చని సస్యరక్షణ శాస్త్రవేత్త శైలజ అన్నారు. గురువారం మండలంలోని ఖానాపూర్‌లో వేరుశనగ పంటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వేరుశనగ పంట 20, 25 రోజుల దశలో ఉందన్నారు. పొగాకు లద్దెపురుగు ఉధృతి ఆర్థికనష్ట పరిమితి స్థాయి కంటే అధికంగా ఉండడం గమనించామన్నారు. ప్రస్తుతం 4,5 లింగాకర్షక బుట్టలను అమర్చుకొని, లద్దెపురుగు పైన నిఘా ఉంచి సిఫార్సు చేసిన మందులు వాడాలన్నారు. ఇయామెక్టిన్ బెంజోయేట్ 50 గ్రాములు ఎకరాకు, క్లోరైం ట్రనిలిప్రోల్ 60 మిల్లీలీటర్లు ఎకరాకి పిచికారీ చేయాలన్నారుకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

తిమ్మాజిపేట, అక్టోబర్ 19 : మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన ఓ యువతి అదృశ్యం అయినట్లు ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు గ్రామానికి చెందిన యువతి (19) ఈ నెల 4 తేదీ నుంచి కనిపించకుండా పోయినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికిన జాడ తెలియకపోవడంతో గురువారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తండ్రి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

బెల్ట్‌షాప్‌పై దాడి : కేసు నమోదు

తతిమ్మాజిపేట, అక్టోబర్ 19: మండలంలోని మారేపల్లిలో అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న బెల్ట్‌షాప్‌పై దాడిచేసి లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్న ఎస్సై భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 8.8 లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్‌టౌన్, అక్టోబర్ 19 : జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం గురువారం ముమ్మరంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రచారాన్ని ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. పట్టణంలో అద్భుతమైన రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, మినీ ట్యాంక్‌బండ్, రెండు పీజీ కళాశాలలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నూతన వ్యవసాయ మార్కెట్, కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు, రోడ్లకు ఇరువైపులా లైటింగ్ ఏర్పాటు, గ్రంథాలయ భవనం, కల్యాణలక్ష్మి, మున్సిపల్ కార్యాలయం, ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా నల్లా నీళ్లు, రైతుకు పెట్టుబడి సాయం, ప్రమాదవశాత్తు మరణిస్తే బీమా వంటి తదితర పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మర్రిగెలుపునకు కృషి

తాడూరు, అక్టోబర్ 19 : మండలంలోని మేడిపూర్ గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ యువకులతో సమావేశాన్ని నిర్వహించినట్లు మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అభివృద్ధి చేశారని, ఎంజేఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మూడోసారి మర్రిని గెలిపించే విధంగా పార్టీ కార్యకర్తలు తమవంతుగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో మండల యూత్ అధ్యక్షుడు గౌరికుమార్, నరేందర్‌తో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవీగా ఆదిశక్తి

తిమ్మాజిపేట: ఇప్పలపల్లిలో పూజలను చేస్తున్న భక్తులు

నాగర్‌కర్నూల్‌టౌన్, అక్టోబర్ 19 : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని పలు మండపాల వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారు గురువారం మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సుభాష్ యూత్, ఫ్రెండ్స్ యూత్‌తో పాటు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవార్లను భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పలు మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను చేశారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహాచండీదేవీ గా..

తిమ్మాజిపేట, అక్టోబర్ 19 : మండలంలో దసరా నవరాత్రుల్లో భాగంగా వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపాల్లో పూజలు కొనసాగుతున్నాయి. గురువారం 5వరోజు అమ్మవారు మహాచండీదేవీగా భక్తులు అలంకరించారు. ఈ సందర్భంగా ఉదయం, సాయం త్రం మండపాల్లో పూజలు చేశారు. మండల కేంద్రంలో అమ్మవారి వద్ద కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవంచ, ఇప్పలపల్లి, అప్పాజిపలి, చేగుంట, నేరళ్లపల్లి, హనుమాన్‌తండా తదితర గ్రామాల్లో ఘనంగా పూజలను నిర్వహించారు. పూజలనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. రాత్రి మండపాల్లో భక్తులు భజనలను నిర్వహించారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పూర్తి బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 19 : నవంబర్ 30న నిర్వహించనున్న శాసనసభ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది అవగాహనతో ఉండాలని జిల్లా శిక్షణ నోడల్ అధికారి డీఆర్‌డీఏ నర్సింగరావు సూచించారు. రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ప్రిసైడింగ్ అధికారులకు ఇంకా శిక్షణ తరగతులు ప్రారంభం కాలేదని కేవలం నాగర్‌కర్నూల్ జిల్లాలోనే కలెక్టర్ సూచనల మేరకే సమయాన్ని తీసుకొని ముందస్తుగానే పకడ్బందీగా సిబ్బందికి శిక్షణ అందజేస్తున్నామన్నారు. రేపటితో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మొదటి విడుత తరగతులు శుక్రవారంతో పూర్తి కానున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు 2500 మంది ఎన్నికల సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించి శిక్షణ తరగతులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తదుపరి శిక్షణలు ఆయా నియోజకవర్గ స్థాయిలో ఉంటాయన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లు జరిగినా అందుకు బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదే నన్నారు. ఎన్నికల అధికారులు, సిబ్బందికి గురువారం సమీకృత కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను తెలుసుకోవాలన్నారు. ఇప్పటివరకు శిక్షణా తరగతులకు హాజరు కాని సిబ్బంది ఎవరైనా ఉంటే శుక్రవారం చివరి శిక్షణ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. డీఈవో గోవిందరాజులు మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్‌రావు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రిసైడింగ్ అధికారులతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ నర్సింగరావు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.

Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీ ట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899

NT-MBNR

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబీ కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, MOHAMMED HASHAM BIN SALAM S/o SALAM BIN ABDUL AZEEZ, R/o H.No: 1-1-81/B/7, Mothinagar, Mahabubnagar Dist, TS-509001, My old Name is MOHAMMED HASHAM S/o SALAM BIN ABDUL AZEEZ, I have changed name as MOHAMMED HASHAM BIN SALAM

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఎస్. హేమలత భర్త ఎస్. వెంకటేశ్ గౌడ్, వయస్సు: 45 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, ఇ.నెం: 2-48, రాజనగర్ గ్రామము, వనపర్తి మండలం, వనపర్తి జిల్లా. నా యొక్క ప్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నంబర్ 1785/1999 గల డాక్యుమెంట్ తేది: 06/10/2023 నాడు రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి రాజీవ్ చౌక్ SBI Bank కీ వెళ్ళే మార్గ మధ్యలో బైక్ పై నుండి క్రింద పడిపోయాయి, కావున ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో క్రింది నంబర్‌కు సంప్రదించి తగిన పారితోషికం పొందగలరు.

సెల్: 87909 90658

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794